# పాత గొడుగు

బయట వర్షం జోరుగా పడుతోంది. పేరిశాస్త్రి మూలనున్న పాతగొడుగు బయటికి తీసి, బూజు దులిపి, పురాణశ్రవణానికి రామమందిరం వేపుబయలు దేరాడు.

మందిరంనడవలో ఓమూల తన గొడుగును భద్రం చేసుకుని, అటు తిరిగాడు. తనలాగే పురాణశ్రవణానికి వొచ్చిన పెద్దమనుషులు తెచ్చుకున్న రకరకాల గోడుగులు, తలోవేపు - గోడలకి వ్రేలాడేపీ - తలుపు చాటునా, గోడమూలనా దాచుకున్నవీఅవుపించినై. అందులో తలుపుచాటున గోడకానించి వున్న కొత్త గొడుగు ఎలెక్ట్రిక్ లైటు కాంతిలో నిగనిగలాడుతూ శాస్త్రి గారికళ్లల్లో జిగేలుమంది.

"ఎంత బాగుంది! - అలాంటిది నాకూ ఒహటుంటే ఎంత బావుణ్ణు!" అనుకున్నాడు. కాని, అలాంటిది తనజన్మలో కొనుక్కో లేడు. కనీసం పదిహేను రూపాయలైనా పెట్టందే తనకిఅలాంటిగొడుగురాదు. అంచేత "నాలాటి దరిద్రుడికి అలాంటిఆశలు పనికిరావు" అనుకుని, ముందుకి నడిచాడు.

రెండడుగులు వేశాడో లేదో అతగాడి బుర్రలో మెరుపులాంటి ఆలోచన మెరిసింది. అడుగులు వెనక్కి పడ్డయ్. మళ్ళీ అంతలోనే ఆ ఆలోచన అంత సబబైందిగా తోచలేదు అతనికి "ఛీ! ఛీ! ఏంపని? ... ఎవరికేనా తెలిస్తే పరువుపోదూ? ఇంత బతుకూ బతికి యీనాటికి దొంగపేరెత్తుకోవాలా? ..." అనుకున్నాడు. కాని, మనసు మాత్రం కొత్తగొడుగుమీదేవుంది.

చివరికి ఓ చక్కటి వుపాయం ఆలోచించాడు. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడం గమనించి, మెల్లగా ఆ కొత్తగొడుగు స్థానంలో తన పాతగొడుగునీ - తన పాత గొడుగుస్థానంలో ఆ కొత్త గొడుగునీమార్చి, తిన్నగా మందిరంలోకి దారి తీశాడు.

వి. యస్. చెన్నూరి

పేరిశాస్త్రి అందరితోబాటు కూచుని పురాణం వింటున్నాడే కాని, ఒక్క ముక్కకూడా అర్థం కావడం లేదు. ధ్యానంతా కొత్త గొడుగుమీదే వుంది.

"పాపం గొడుగు సొంతగాడెవడోగాని, అవసరంలో తన గొడుగు అవునో కాదో అనైనా చూచుకోకుండా, పాతగొడుగు పట్టుకెళతాడు. ఆ కొత్తగొడుగు నాకు మిగిలిపోతుంది. ఎంచక్కావుందాగొడుగు! ... ఇంతకీ యీరోజు నిద్రలేచి ఎవరి మొహం చూచానో గాని బలేఛాన్సు కొట్టేస్తున్నాను ..." అని తనలో తాను వుబ్బితబ్బిబ్బులౌతున్నాడు.

పురాణపఠనం ఆఖరిఅధ్యాయంలోకి అడుగెట్టింది. ఆవులింతలద్వారా నిద్రాదేవతని ఆహ్వానించేవారూ - కునికిపాట్లద్వారా పెద్దమ్మని పూజించేవారూ - వొకొక్కరుగా ఇళ్లకు జారుకొంటున్నారు. మన పేరిశాస్త్రిగారిక్కూడా నిద్ర ముంచుకొస్తోంది కాని, అక్కణ్ణించిమాత్రం కదల్లేదు.

"ముందుగా లేచి, ఆ కొత్తగొడుగుని పట్టుకుపోతుండగా సొంతగాడి కంటబడితే పెద్ద చిక్కొచ్చి పడుతుంది. నన్ను దొంగక్రింద జమకట్టవచ్చు. ముందు అతడే నా పాత గొడుగునిపట్టుకెళ్లాలి. అప్పుడయితే నిర్భయంగా నేనాగొడుగుని పట్టుకెళ్లవచ్చు. అప్పుడు ఒకవేళ


సకల దంత వ్యాధులకు

కోతిమార్కు నల్లపండ్లపొడి



ప్రతిచోట దొరకును

నోగి అండ్ కో

87 చైనాబజార్ రోడ్, మద్రాసు-1

బెజవాడ స్టాకిస్టులు: స్టేట్ ప్రమోటింగ్ కార్పరేషన్, పోస్టుబాక్సు నెం. 60 గాంధీనగరం.

సొంతగాడి కంటబడ్డా ఫరవాలేదు. పొరబాటున జరిగిందని అతడే వొప్పుకుంటాడు. అంచేత అందరూ వెళ్లిం తరువాతగాని, నేనిక్కణ్ణించి కదలకూడదు"అని నిశ్చయించుకున్నాడు.

పురాణం ఆఖరైంది. అందరూ వెళ్లాక పేరిశాస్త్రి మెల్లగా లేచి బయలుదేరాడు.

తీరా శాస్త్రిగారు నడవలోకి చేరుకుని, గొడుగుకోసంచూసేసరికి గుండె గబుక్కున ఆగిపోయింది. కొత్తగొడుగు కాదుకదా, కనీసం పాతగొడుగైనా కనిపించలేదు.

"ఎవడో దొంగవెధవ నానోట మట్టికొట్టి రెండు గొడుగులూ కాజేశాడు. ఎంతపని జరిగింది!" అనుకుంటూ స్థాణువులా నుంచుండిపోయాడు.

పాపం, అత్యాశకుపోయి వున్నది కూడా పోగొట్టుకున్నందుకు తన్ను తాను నిందించుకుంటూ, యేడుపు ముఖంతో ఇల్లు చేరుకున్నాడు.

శాస్త్రిగారికి ఆరాత్రి యెంత ప్రయత్నించినా నిద్ర పట్టలేదు.

మరునాటిపుదయం ప్లీడరు రమణయ్యపంతులుగారింటికి సంభావనకి వెళ్లాలిసి వొచ్చింది. తన పాత గొడుగు ప్లీడరుగార్లింట్లో టేబులు మీదకనిపించేసరికి శాస్త్రిగారి ఆశ్చర్యానికి మేరలేకపోయింది. కాని, ఆగొడుగు తనదని చెప్పకునేందుకు తటపటాయించాడు. ఈ ప్రస్తావన ప్లీడరుగారితో ఎలా తేవడమా అని ఆలోచిస్తూనే వున్నాడు.

భోజనానంతరం పంతులుగారు శాస్త్రిగారితో ఆమాటా యీమాటా ముచ్చటిస్తూ, రాత్రి యెవడో దొంగవెధవ తన కొత్త గొడుగుని తస్కరించి, దాని స్థానంలో యీ పాతగొడుగుని వదలిపెట్టివెళ్ళిన వుదంతాన్ని ప్రస్తావనకి తెచ్చేసరికి శాస్త్రిగారి మనస్సుళ్లో గతుక్కుమంది.

ఆ పాతగొడుగు తనదేనని చెప్పుకుని, దొంగతనం నెత్తినేసుకోవడం యేమంత తెలివయిన పనిగా తోచలేదు శాస్త్రిగారికి. అంచేత 'గప్ చిప్'గా వుండిపోయాడు.

పైకిమాత్రం గొడుగుని చేతిలోకి తీసుకుని - అటూ ఇటూ తిప్పి పరిశీలించి - "అబ్బే, గొడుగు చాల పాతది. ఇంతకూ వాడెవడో దొంగవెధవ బలేటోక్రా వేశాడు మీకు" అని తన అభిప్రాయాన్ని వెల్లడించినట్టు వెల్లడించాడు. కాని, మన

(43-వ పేజీ చూడండి)



ఎవరూ లేకపోవడం గమనించి, మెల్లగా ఆకొత్తగొడుగు స్థానంలో తన పాతగొడుగునీ- తన పాత గొడుగు స్థానంలో కొత్తగొడుగునీ మార్చి తిన్నగా మందిరంలోకి దారితీశాడు.

కాని ఆ ప్రశ్నకు నేనే జవాబు చెప్పలేను. నా ప్రాణం తల్లడిల్లి సమూలం తలక్రిందులైంది. నాకు నిద్రఅనేది లేకుండా అంతర్థానమైంది. రాత్రీ పగలూ సదా సర్వకాల సర్వావస్థలయందూ అతిఘోరమైన భీతి ఒకటి నన్ను వెంటాడుతూ ఉంది. నారోజులు సమీపించిన వనిన్నీ నేనిక మరణించక తప్పదనిన్నీ, ఇదంతా నమ్మలేనిస్థితిలోనే మరణించక తప్పదనిన్నీ నాకు గట్టిగా తోస్తోంది. ఆమనిషి తాను చేసిన కొన్ని నీతి మాలిన దుష్కార్యములగూర్చి నాతో చెప్పి వెల్లడించినప్పుడు, అతడు పశ్చాత్తాపంతో కంట తడిపెట్టినప్పటికీ, ఆ విషయములను నేను తిరిగీ జ్ఞప్తికి తెచ్చుకొంటే నా గుండె చెదిరిపోతుంది. కాని, అట్టర్సన్! నీకొక్కవిషయం మనవిచేస్తాను. నామాటను నీవు త్రోసివేయకుండా గౌరవిస్తే అంతే చాలు. నాముందు జెకిల్ స్వయంగా ఒప్పుకొని చెప్పినదానినిబట్టి, ఆరాత్రి నాయింటికివచ్చిన ఆవ్యక్తి 'హైడ్'అనే పేరుగలవాడు. క్యారూను హత్యచేసి, దేశమంతటా దశదిశల వేటాడుచున్నప్పటికీ కన్పించని వ్యక్తి అతడు—

హాస్టీ లాన్యన్.

(ఇంకా వుంది)

# పాత గొడుగు

(37-వ పేజీ తరువాయి)

సులోమాత్రం తన దురదృష్టానికి తన్ను తాను నిందించుకుంటూనే వున్నాడు.

ఇంతలో ప్లీడరుగారిఅన్నకుమారుడు అక్కడికి వొచ్చాడు.

"నిన్నరాత్రి మెయిలుకి వొస్తానని బాబాయి వుత్తరం రాశాడు. తప్పకుండా స్టేషన్లో కలుసుకోమనికూడా రాశాడు. రామమందిరంలో పురాణంవింటూ అసలావిషయాన్నే మరిచిపోయాను. తీ రా స్టేషన్లో బండికూత వినిపించేసరికి ఆవిషయం జ్ఞాపకానికి వొచ్చింది. చివుక్కున లేచి పరుగెత్తాను. వర్షం పడుతోండడంమూలాన మనవాళ్ళ గొడుగేదయినా అవుపిస్తుందేమోనని నడవలో గొడుగులన్నీ గాలించాను. చివరికి ఓమూలనున్న మన కొత్తగొడుగుని ఆనవాలుకట్టి పట్టుకుని పరుగెత్తాను. మీకు చెప్పడానికయినా తడవు లేకపోయింది" అంటూ చేతనున్న గొడుగు ప్లీడరుగారిముందు పెట్టాడు.

ఆ గొడుగునిచూచేసరికి శాస్త్రిగారికళ్లు గిర్రున తిరిగిపోయాయి. రాత్రి తను తస్కరించదలచుకున్న గొడుగు అదే.

"ఆఁ...ఏఁవిఁటీ? అలాగా? అయితే యీ గొడుగు ఎవరిదో పాపం! నాగొడుగు కనిపించకపోయేసరికి నేనే పొరబాటుపడ్డానల్లేవుంది. అయ్యోపాపం! ఎవరిదోయిది" అని రమణయ్య పంతులుగారంటోంటే, శాస్త్రులుగారు గుటకలు మింగుతూ కూచున్నారేకాని, గొడుగు'నాద'ని చెప్పలేకపోయారు.

పాపం! ఎలా చెబుతాడు? ఇంతసేపూ తనది కాదన్నట్టు ప్రవర్తించిన ఇప్పుడు తనదేనని చెప్పడం యెలాగ? - పోనీ, చెబితే మాత్రం పంతులుగారు నమ్ముతారా? - చూస్తూ చూస్తూ రెండు గొడుగులూ పంతులుగారిచేత బెట్టి, సెలవు పుచ్చుకుని యేడుస్తూ ఇంటి మొహం పట్టాడు. అంతకంటే చేసేదేముంది గనక?... ★




కాంచన ద్వీపం
వెల 1-8-0
పోస్టుఖర్చులు ప్రత్యేకం.
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1.